

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం



మంగళవారం, 16 ఏప్రిల్ 2024


## బాధ్యత వహించాల్సిన అధికారులతోనే విచారణ చేయిస్తే ఎలా?

★ సీఎంపై రాయి దాడిపై ప్రశ్నిస్తూ జనసేనాని ట్వీట్

జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ ట్వీట్ సారాంశం



శతఘ్ని న్యూస్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి మీద గులక రాయితో దాడి విషయంలో బాధ్యత వహించాల్సిన అధికారులతోనే విచారణ చేయిస్తే ఎలా? వివిఐపి కేటగిరీలో ఉన్నారనే కదా సదరు పాలకుడు ఏ ప్రభుత్వ కార్యక్రమానికి వెళ్ళినా పరదాలు కట్టి... చెట్లు కొట్టేసేవారు. అన్నీ పట్టపగలే నిర్వహించారు కదా. మరి ఏ ఉద్దేశంతో విజయవాడ నగరంలో విద్యుత్ కూడా నిలిపివేసి చీకట్లో యాత్ర చేయించారు? పరదాలూ కట్టలేదు... చెట్లూ కొట్టలేదు.

ఈ దాడి విషయంలో రాష్ట్ర పోలీసు యంత్రాంగానికి బాస్ అయిన డీజీపీ, ఇంటెలిజెన్స్ చీఫ్, విజయవాడ పోలీస్ కమిషనర్, ముఖ్యమంత్రి సెక్యూరిటీ అధికారుల పాత్ర గురించీ విచారణ చేయించాలి. వాళ్ళు తీసుకున్న భద్రత చర్యల్లో లోపాలు ఏమిటి? ఇంటెలిజెన్స్ వైఫల్యం ఏమిటనేది తేలాలి. ముందుగా సదరు అధికారులను బదిలీ చేసి, సచ్ఛీలత కలిగిన అధికారులకు విచారణ బాధ్యత అప్పగిస్తేనే గులక రాయి విసిరిన చేయి... ఆ చేయి వెనక ఉన్నదెవరో బయటపడుతుంది. సూత్రధారులు, పాత్రధారులెవరో తేలుతుంది.

ఆంధ్రప్రదేశ్ లో గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు పర్యటించి ఎన్నికల సభలో పాల్గొన్నప్పుడే సెక్యూరిటీపరమైన లోపాలు వెల్లడయ్యాయి అనే విషయాన్ని కూడా ఈ సందర్భంలో గుర్తు చేస్తున్నాను. ఇలాంటి అధికారులు ఉంటే– గౌరవ ప్రధానమంత్రి గారు మరోసారి పర్యటించినప్పుడూ ఇంతే నిర్లక్ష్యం ప్రదర్శిస్తారు. వీళ్లతో ఎన్నికలు ఎలా పారదర్శకంగా నిర్వహించగలరు? ఈ విషయంపై కేంద్ర ఎన్నికల సంఘం, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి దృష్టిపెట్టాలి.

## పిఠాపురంలో శ్రీ పవన్ కళ్యాణ్ ఇంటి నిర్మాణం చేపడుతున్నారు

* పిఠాపురమే ఆయన శాశ్వత నివాస స్థలం
* శాసనసభ సమావేశాలు, కేంద్ర పర్యటనలు, పార్టీ కార్యకలాపాలు మినహా నియోజకవర్గంలోనే ఎప్పుడూ ఉంటారు
* పిఠాపురంను దక్షిణకాశిగా తీర్చిదిద్దుతాం
* పిఠాపురం మీడియా సమావేశంలో శ్రీ కె. నాగబాబు



శతఘ్ని న్యూస్: పిఠాపురంలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఇప్పటికే స్వంత ఇల్లు నిర్మించే పనిలో ఉన్నారని, పిఠాపురం నియోజకవర్గం శ్రీ పవన్ కళ్యాణ్ గారి శాశ్వత నివాస స్థలం అవుతుందని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. నాగబాబు గారు స్పష్టం చేశారు. శాసనసభ సమావేశాలు, కేంద్ర పర్యటనలు, పార్టీ కార్యకలాపాల కోసం పర్యటనలు మినహా నియోజకవర్గంలోనే ఎప్పుడూ ఉంటారని, నియోజకవర్గం ప్రజల సమస్యలు స్వీకరించి వాటి పరిష్కార మార్గాల కోసం ప్రత్యేక సిబ్బందిని కూడా నియమించనున్నట్లు, స్వయంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారే హాజరయ్యి చేపట్టాల్సిన కార్యక్రమాలు ఆయనే స్వయంగా చేపడతారని వెల్లడించారు. పిఠాపురం నియోజకవర్గంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శ్రీ నాగబాబు గారు మాట్లాడారు. దేవాలయాలు, మసీదులు, చర్చిలతో మూడు మతాల వారు సామరస్యంగా ఉండే పవిత్రమైన శాంతికి నిలయం పిఠాపురం అని, అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటైన శక్తి పీఠం కొలువై ఉన్న పవిత్ర ఆధ్యాత్మిక పిఠాపురంలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు పోటీకి దిగడం మా అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. పిఠాపురంను దక్షిణకాశిగా తీర్చిదిద్దుతామని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముఖ్యభూమిక పోషించే మీడియా పట్ల జనసేన పార్టీకి ఎల్లప్పుడూ గౌరవం ఉంటుందని చెప్పారు. కొన్ని మీడియా సంస్థల అధినేతల ఒత్తిళ్లకు తలొగ్గి వారికి అనుగుణంగా పని చేయాల్సిన పరిస్థితి కొంతమందికి ఉన్నప్పటికీ, సామాజిక బాధ్యత గల పౌరులుగా జర్నలిస్టులను తామెప్పుడూ గౌరవిస్తామని అన్నారు. గత 15 ఏళ్లుగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు రాజకీయాల్లో ఉన్నారు, ఒక్కసారి శాసనసభ్యులుగా అవకాశం కల్పిస్తే చట్ట సభల్లో ప్రజా గళం వినిపించగలరని చెప్పారు. పవన్ కళ్యాణ్ గారు తీసుకునే ఏ నిర్ణయం అయినా ప్రజా క్షేమం, ప్రజా సంక్షేమం కోసమే ఉంటుందని తెలిపారు. రూల్ ఆఫ్ లా న్యాయ బద్ధంగా అమలవ్వాలని ఆశిస్తారని, పవన్ కళ్యాణ్ గారి నిబద్ధత మనందరికీ తెలిసిన విషయమేనని చెప్పారు. దుర్మార్గ పరిపాలన, దమన నీతిపై పోరాటాలు చేస్తారు తప్ప వ్యక్తిగతంగా పవన్ కళ్యాణ్ గారికి ఎవరి మీద కోపం ఉండదని, ఏ విధమైన వ్యక్తిగత ఆకాంక్షల కోసం పని చేయరని చెప్పారు. రాష్ట్రంలో ప్రస్తుతం రైతులు, మహిళలు, కార్మికులు, వ్యాపారస్తులు ఎవరూ ఆనందంగా లేరని, 30 వేల మంది మహిళలు అదృశ్యం అయితే కనీసం ఆ విషయంపై రివ్యూ చేసే సమయం కూడా జగన్ రెడ్డికి లేదా అని ప్రశ్నించారు. అదృశ్యం అయిన మహిళలు ఎటువంటి నరకంలో బ్రతుకుతున్నారో తలచుకుంటేనే భయమేస్తోంది అన్నారు. రైతుల ఆత్మహత్యలు గురించి అబద్ధాలు చెప్పే అసమర్థ ప్రభుత్వంలో పవన్ కళ్యాణ్ గారు ఆత్మహత్యలు చేసుకున్న వేలాది మంది కౌలు రైతుల కుటుంబాలకు కోట్ల రూపాయలు రైతు భరోసా అందజేస్తోన్న సంగతిని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పిఠాపురం నియోజకవర్గం మాత్రమే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తం ప్రతీ ఇంటి కోసం, ప్రతీ కుటుంబం కోసం పని చేస్తారని చెప్పారు. మేము ఎవరికి నష్టం చేయం, కానీ తప్పు చేసిన వారిని మాత్రం వదిలి పెట్టమని అన్నారు. రైతులు, మహిళలు సంతోషంగా ఉంటే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ఆలోచించే నాయకుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారు అని అన్నారు.

* రక్షణకు నిలయంగా ఉండే రాష్ట్రం భయానికి కేంద్రం అయింది: జనసేన స్టార్ కాంపైనర్ సాగర్

గతంలో రక్షణకు నిలయంగా ఉండే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఇప్పుడు భయానికి కేంద్ర బిందువు అయిందని జనసేన స్టార్ కాంపైనర్ సాగర్ వెల్లడించారు. రాష్ట్రంలో సగటు పౌరుడు స్వేచ్ఛగా బ్రతికే పరిస్థితులు లేవని, ప్రశ్నించిన వారిని హింసించే దుస్థితి నెలకొని ఉన్నదని అన్నారు. సినిమా నటులు రాజకీయాలు చేయకూడదని కొందరు వైసీపీ నాయకులు చెప్తుంటే హాస్యాస్పదంగా అనిపిస్తోందని, సినిమా నటులకు సామాజిక బాధ్యత ఎక్కువ ఉంటుందన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జనసేన జాతీయ మీడియా అధికార ప్రతినిధి శ్రీ వేములపాటి అజయ్ కుమార్ గారు, పిఠాపురం కో ఆర్డినేటర్ శ్రీ మర్రెడ్డి శ్రీనివాస్ గారు, శ్రీ మహేందర్ రెడ్డి గారు, శ్రీ శంకర్ గౌడ్ గారు, శ్రీ వెన్నా జగదీష్ గారు, శ్రీ కదారి నాయుడు గారు, శ్రీ చక్రధర్ రావు గారు, శ్రీ పిల్లా శివశంకర్ గారు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకార గ్రామాలలో రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు మేము అనుకూలం

* జనసేన ప్రధాన కార్యదర్శి శ్రీ కె. నాగబాబు



శతఘ్ని న్యూస్: ప్రతీ పౌరుడికి ఉచిత విద్య, వైద్యం అందజేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంటుందని, జనసేన, తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ కూటమి ప్రభుత్వంలో మత్స్యకార గ్రామాలలో రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేసేందుకు అనుకూలంగా మేము పని చేస్తామని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. నాగబాబు గారు స్పష్టం చేశారు. జనసేన పార్టీ మత్స్యకార వికాస విభాగం పిఠాపురం నియోజవర్గం యు కొత్తపల్లి మండలం నాయకులు సోమవారం శ్రీ నాగబాబు గారిని ప్రత్యేకంగా కలిశారు. ఫార్మా కంపెనీ నుంచి వచ్చే వ్యర్థాల వలన సముద్రం నీరు కలుషితం అవుతోందని, ఓ.ఎన్.జి.సి. ఆయిల్ వెలికితీత కారణంగా మత్స్య సంపద తగ్గిపోతుందని నివారణ చర్యలు తీసుకోవాలని మత్స్యకార వికాస విభాగం నాయకులు శ్రీ నాగబాబు గారిని కోరారు. ఈ సందర్భంగా శ్రీ నాగబాబు గారు మాట్లాడుతూ.. సముద్ర తీర ప్రాంతాల్లో మత్స్యకారుల కనీస అవసరాలు, భద్రతా చర్యలు ప్రభుత్వాలు తీసుకోవట్లేదు అని అన్నారు. క్రాప్ హాలిడే సమయంలో సముద్రపు వేటకు వెళ్లకూడదని మత్స్యకారులకు ఉన్న ఆలోచనలో సగం కూడా ప్రభుత్వానికి లేదని అన్నారు. జీ.ఓ. నెం. 217 వచ్చినప్పుడు అది ఖండిస్తూ జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు జీఓ కాపీలు చింపి నిరసన వ్యక్తం చేసిన విషయం ఈ సందర్భంగా గుర్తు చేశారు. క్రాప్ హాలిడే సమయంలో మత్స్యకారులకు జీవన భృతి చెల్లించాలని అన్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా మత్స్యకార వికాస విభాగం అధ్యక్షులు శ్రీ మల్లాడి రాజు గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ వంక కొండబాబు గారు, యు కొత్తపల్లి మండలం మహిళా కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి అమల, యు కొత్తపల్లి మండలం అధ్యక్షుడు సోదే రవికిరణ్, ఉప్పాడ గ్రామ అధ్యక్షులు సూరాడ శ్రీను, కొనవపేట అధ్యక్షులు పల్లెటి దేవుడు, మూలపేట అధ్యక్షులు సింహాద్రి, జిల్లా ప్రధాన కార్యదర్శి మెరుగు ఇజ్రాయిల్, నాగేశ్వరరావు, మైలపల్లి రాజు, నాలుగు గ్రామాల ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, జనసేన నాయకులు శ్రీ సాగర్, శ్రీ మహేందర్ రెడ్డి, శ్రీ శంకర్ గౌడ్, శ్రీ మర్రెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
SRI TV
మంగళవారం, 16 ఏప్రిల్ 2024






# వైసిపి పార్టీ నుంచి భారీ చేరికలు

శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం, గ్రామపంచాయతీలో నిధులను దారి మళ్లించి గ్రామాల అభివృద్ధిని ముఖ్యమంత్రి జగన్ నిర్వీర్యం చేశారని తాడేపల్లిగూడెం అసెంబ్లీ నియోజకవర్గ ఉమ్మడి పార్టీల అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి వైయస్ఆర్సీపీ నుంచి పెంటపాడు మండలం ప్రతిపాడు గ్రామ వైసీపీ నాయకుడు మజ్జి అప్పారావు తన అనుచరులతో కలిసి జనసేన పార్టీలో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆయన నివాసం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో బొలిశెట్టి మాట్లాడుతూ త్రాగునీరు, రోడ్లు సైతం వేయలేని స్థితిలో ఈ ఐదేళ్ల పరిపాలన కొనసాగిందని దీనికి చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. జనసేన పార్టీలోకి వచ్చిన ప్రతి కార్యకర్త కష్టాల్లోనూ నేను ఉంటానని భరోసా ఇచ్చారు. జనసేన కుటుంబం జగమంత కుటుంబంగా మారిందని తాడేపల్లిగూడెంలో వైసీపీ ఖాళీ అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తోట గోపి, పైబోయిన రఘు, పైబోయిన వెంకటరామయ్య, వర్తనపల్లి కాశి, పుల్ల బాబి, జగత సోమశేఖర్, వీర్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నందలూరు మండలంలో ఇంటింటికీ ప్రచారం

శతఘ్ని న్యూస్: రాజంపేట ఎన్డీయే కూటమి అభ్యర్థులైన ఎంపీ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి మరియు ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం లకు నందలూరు మండలంలో నాయకుల మద్దతు కూడగట్టేందుకు మూడు పార్టీల నాయకులు విస్తృతంగా పర్యటించడం జరిగింది. రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు యల్లటూరు శ్రీనివాస ఆదేశానుసారం నందలూరు మండలంలో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఉమ్మడి అభ్యర్థులు అత్యధిక మెజారిటీతో గెలవాలని సోమవారం పాటూరు పంచాయతీ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కూటమి నాయకులు. అనంతరం ప్రచార కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి అభ్యర్థులు ఎంపీ ఎమ్మెల్యేలుగా రాజంపేటలో విజయకేతనం ఎగరవేయడం తథ్యమని వారు ఘంటాపథంగా తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా పాలక పక్షానికి తీవ్ర వ్యతిరేకత ఉందని భవిష్యత్తులో ఇటు రాష్ట్రంలో, అటు దేశంలో ఎన్డీఏ ప్రభుత్వం రావడం తథ్యమని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు యల్లటూరు శివరామరాజు, తెలుగుదేశం నాయకులు సమ్మెట శివప్రసాద్, యెద్దల విజయసాగర్, బీజేపీ నాయకులు షబ్బీర్ అహ్మద్, అరిగె రాంప్రసాద్, వినోద్ వర్మ, తోట నాగేశ్వరరావు, జయచంద్రారెడ్డి, ఆకుల చలపతి తదితరులు పాల్గొన్నారు.



## జనసేన-టీడీపీ-బీజేపీ వీరఘట్టం మండల స్థాయి సమావేశం

శతఘ్ని న్యూస్: ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా, పాలకొండ నియోజకవర్గం, వీరఘట్టం మండలంలో జనసేన-టీడీపీ-బీజేపీ వీరఘట్టం మండల స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ తూర్పు కాపు కన్వీనర్ పొదిలాపు కృష్ణ మూర్తి ఎక్స్ తోటపల్లి చైర్మన్ నిమ్మక పాండురంగా రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి జనసేన జానీ, వీరఘట్టం మండల టీడీపీ నాయకులు ఉదయాన ఉదయ్(సంతోష్) పట్టణ పార్టీ అధ్యక్షులు జామి లక్ష్మి నారాయణ, జనసేన పార్టీ వీరఘట్టం మండల నాయకులు మత్స పుండరీకం, వీరఘట్టం మండలం టౌన్ నాయకులు సరిపల్లి అచ్యుత్, సీనియర్ నాయుకులు సతివాడ వెంకట రమణ, గర్భాపు నరేంద్ర, యూత్ లీడర్స్ కర్నెన సాయి, పవన్, ఉదయాన చరణ్, నందివాడ పండు, నేటిదా సందీప్, బొత్స కార్తీక్, వివిధ గ్రామ జనసేన నాయుకులు, జనసైనికులు, కార్యకర్తలు బిజెపి ఓబిసి ఉత్తరాంధ్ర జోన్ ఇన్చార్జ్ అరకు పార్లమెంట్ ఇంచార్జ్ గుణుపూర్ వెంకట నాయుడు, దేవకివాడ లక్ష్మణరావు జిల్లా సెక్రెటరీ, మండల అధ్యక్షురాలు సీతాలక్ష్మి, వీరఘట్టం మండలం ఉమ్మడి పార్టీల గ్రామ నాయుకులు, వీరమహిళలు పాల్గొన్నారు.



## ఐరాలలో ఎన్నికల ప్రచారం



శతఘ్ని న్యూస్: పూతలపట్టు నియోజకవర్గం, ఐరాల మండలం, ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళీమోహన్ మరియు ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాదరావులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఐరాల మండలంలోని 35 యాల్లంపల్లి పంచాయతీలోని వివిధ గ్రామాలలో గుట్టకింద పల్లి యల్లంపల్లి గ్రామాలలో ఎమ్మెల్యే అభ్యర్థి అయిన కలికిరి మురళీమోహన్ తో కలిసి జనసేన పార్టీ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఏపీ శివయ్య పాల్గొని అక్కడ ఓటర్లను ఉమ్మడి అభ్యర్థి ఎంఎల్ఏ, ఎంపీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను ఏపీ శివయ్య కోరారు. ఈ కార్యక్రమంలో ఐరాల జనసేన పార్టీ మండల అధ్యక్షులు అయిన పురుషోత్తం గారు మరియు తెలుగుదేశం మండల అధ్యక్షుడు గిరినాయుడు ,జనసేన పార్టీ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ శివప్రసాద్ ,కార్యదర్శులు కమిటీ మెంబర్లు, పూల ప్రభాకర్, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, జనసేన పార్టీ అధికార ప్రతినిధి మట్టపల్లి మునిరాజు, రాష్ట్ర కార్యదర్శి మహదేవ సందీప్, మాజీ జడ్పిటిసి లతా, నటరాజు, మాజీ మండలాధ్యక్షుడు జై చంద్రయ్య, వేదగిరి వారి పల్లి సర్పంచ్ ప్రశాంత్ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ మండల ఉపాధ్యక్షులు పై దామోదరం, తెలుగుదేశం పార్టీ నాయకులు రుషి నాయుడు మరియు జనసేన యువనాయకుడు కిషోర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## సంక్షేమ నిధి బొక్కిన జగన్

శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం: కష్టమే ఆయుధంలా జీవించే కార్మికుల నోట్లో మట్టి కొట్టి వారికి ఇవ్వాల్సిన సంక్షేమ నిధిని జగన్ ప్రభుత్వం బొక్కేసిందని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెంలోని భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ సంఘం భవనంలో సోమవారం రాత్రి నవనిర్మాణ కార్మికులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా సమయంలో ఇసుక లేక, పని లేక భవన నిర్మాణ కార్మికులు, ఇతర రంగాల కార్మికులు కష్టంలో ఉంటే వైసీపీ ప్రభుత్వం వారిని పట్టించుకోలేదని అన్నారు. స్థానిక మంత్రి కరోనా ఉన్న సమయంలో బెంగళూరులో కూర్చుంటే ప్రజల కష్టాలను తాము చూసామని మున్సిపల్ కార్మికులకు నిత్యవసర సరుకులు ఇస్తుంటే టిడిపి ఇన్చార్జి వలవల బాబ్జి పై మంత్రి కేసులు పెట్టించారని గుర్తు చేశారు. నియోజవర్గంలో ఎక్కడ చెరువు, కాలవ గట్టు, గ్రావెల్ క్వారీలు అన్ని ధనర్జన ధ్యేయంగా స్వాహా చేశారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి వలవల బాబ్జి, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ, భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సంఘం అధ్యక్షుడు దువ్వ శ్రీను, టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు, భవన నిర్మాణ కార్మిక సంఘ నాయకులు పాల్గొన్నారు.



SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

మంగళవారం, 16 ఏప్రిల్ 2024




## ఏదేమైనా పవన్ కళ్యాణ్ వెంటే మా పయనం

శతఘ్ని న్యూస్: నెల్లూరు, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ చెప్పిన విధంగా ఉమ్మడి అభ్యర్థులను గెలిపించుకుంటాం అంటూ వెంగల్ రెడ్డి పల్లిలో జనసేన పార్టీలోకి చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ మాట్లాడుతూ జిల్లాలోని నియోజకవర్గాల్లో అధ్యక్షులు ఆశయాలని నమ్మి ఈరోజు పార్టీలో చేరుతున్న యువతని సాదరంగా ఆహ్వానిస్తున్నాం. రేపటి భవిత కోసం కష్టపడగలిగిన నాయకుడు పవన్ కళ్యాణ్ ని నమ్మి వస్తున్న యువతకు అభినందనలు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఏర్పరచుకున్న పొత్తుకు మద్దతు తెలిపి మీ ఓట్లే కాకుండా వారి చుట్టుపక్క వాళ్ళని ప్రభావితం చేసి ప్రజా ప్రభుత్వాన్ని స్థాపించాల్సిందిగా పిలుపునిచ్చారు. అనంతరం రాష్ట్ర రాష్ట్రంలో కీలక సమస్యలను పరిష్కరించే దిశగా సూపర్ సిక్స్ గ్యారంటీలు ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, వెంకటగిరి నియోజకవర్గం, వెంగల్ రెడ్డి పల్లిలో జనసేన, తెలుగుదేశం, బిజెపిల ఉమ్మడి అభ్యర్థి కురుగొండ లక్ష్మీ ప్రియని సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అంటూ స్థానిక జనసేన నాయకులు హరి, రాధమ్మ, తోట కృష్ణయ్య మరియు ఇతర జనసేన తెలుగుదేశం నాయకులతో కలిసి ప్రచారంలో పాల్గొనడం జరిగింది.



## కొండపి నియోజకవర్గంలో టిడిపి గెలుపు జనసేన-బిజేపి లక్ష్యం

శతఘ్ని న్యూస్: కొండపి నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలకు తీరని అన్యాయం చేసింది ఈ వైసిపి ప్రభుత్వం, జనసేన బిజేపి రెండు పార్టీలు పొత్తు ధర్మం పాటిస్తూ టిడిపి గెలుపు కోసం కృషి చేస్తాము. వైసిపి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగలేదు, ప్రజలకు తాగునీరు సాగునీరు కోసం వైసిపి ప్రభుత్వం ఏమీ చేసింది ? సంగమేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేస్తాము అని వైసిపి నాయకులు మాయమాటలు చెప్పారు, గ్రామాల్లో కొత్తగా సిసి రోడ్లు వేయలేదు, డ్రైనేజీలు నిర్మించలేదు, ముఖ్యంగా రైతులకి తీరని అన్యాయం జరిగింది. అన్ని కులాల కార్పొరేషన్లు ద్వారా ఎవ్వరికీ కూడా ఎటువంటి లోన్లు ఇచ్చిన దాఖలాలు లేవు. టిడిపి ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిలో కనీసం 10 శాతం కూడా ఈ వైసిపి ప్రభుత్వం ప్రజలను అభివృద్ధి చేయలేకపోయింది, జనసేన టిడిపి బిజేపి మూడు పార్టీల ఉమ్మడి అభ్యర్థి ఎమ్మెల్యే స్వామిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుని కొండపి నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందేలాగా చూస్తాము అని కొండపి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐయినాబత్తిన రాజేష్, గూడా శశిభూషణ్, సయ్యద్ ఖాజా హుస్సేన్, కాసుల శ్రీనివాస్, నాగరాజు, కర్ణ తిరుమలరెడ్డి, అత్యల సురేష్ బాబు, వరికూటి చిరంజీవి, చనగర రాజేష్, కిరణ్, నరసింహ, ఆనంద్, కుంచాల ప్రసాద్, తన్నీరు శ్రీను, మలినేని గీతాంజలి, శివకుమారి, అడుసుమల్లీ రాధిక, సుల్తాన్ బి, చిట్టా తిరుమల, వీర బ్రహ్మయ్య జనసేన-బిజెపి మండల మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు.




## కళ్యాణదుర్గంలో వాల్మీకుల ఆత్మీయ సమావేశం

శతఘ్ని న్యూస్: కళ్యాణదుర్గం నియోజకవర్గం, కళ్యాణదుర్గం పట్టణంలోని ప్రజావేదికలో నిర్వహించిన వాల్మీకుల ఆత్మీయ భారీ సమావేశానికి జనసేన పార్టీ వాల్మీకుల సామాజికవర్గం తరపున జనసేన పార్టీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, కళ్యాణదుర్గం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ బాల్యం రాజేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అదేవిధంగా పట్టణంలో వాల్మీకి కార్యకర్తలు, వాల్మీకి నాయకులు, వాల్మీకి మహిళలు, వాల్మీకి కులస్తులతో కలిసి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. తర్వాత ఈ సమావేశానికి జనసేన పార్టీ తరపున కళ్యాణదుర్గం పట్టణ అధ్యక్షులు వంశీకృష్ణ, క్రమశిక్షణ కమిటీ సభ్యులు గంగరాజు, శెట్టూరు మండల ఉపాధ్యక్షులు చెర్లోపల్లి రామలింగ, కుందుర్పి మండల ఉపాధ్యక్షులు ప్రసన్న కుమార్ జనసేన పార్టీ వాల్మీకుల సామాజికవర్గం తరపున పాల్గొన్నారు.



## విజయవాడ పశ్చిమలో కూటమి ఎన్నికల ప్రచారం



శతఘ్ని న్యూస్: విజయవాడ, జనసేన-టిడిపి బలపరిచిన బిజెపి ఉమ్మడి అభ్యర్థి సత్యనారాయణ(సుజనా) చౌదరి గెలుపు కొరకు ఆయన సోదరి ధనలక్ష్మి, కేశినేని శివనాథ్ (చిన్ని) భార్య జానకి లక్ష్మి పశ్చిమ నియోజకవర్గం 40వ డివిజన్లో పర్యటిస్తూ స్థానిక ప్రజలను కమలం మరియు సైకిల్ గుర్తుపై ఓట్లు వేయాలని అభ్యర్థించారు. కూటమి అభ్యర్థులు గెలిస్తే పశ్చిమ నియోజకవర్గం రాష్ట్రంలో నెంబర్ వన్ గా ఉండే విధంగా కృషి చేస్తారని హామీ ఇచ్చారు. 47వ డివిజన్ టీడీపీ ప్రెసిడెంట్ చిన్న సుబ్బయ్య, జనసేన పార్టీ ప్రచార కమిటి విజయవాడ అర్బన్ కో-ఆర్డినేటర్ తిరుపతి సురేష్, 42వ డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షురాలు తిరుపతి అనూష పాల్గొని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ కార్యకర్తలు, టిడిపి పార్టీ కార్యకర్తలు, బిజెపి పార్టీ కార్యకర్తలు అత్యధికంగా పాల్గొన్నారు.

## నరసాపురం పట్టణం 3వ వార్డులో మనకోసం మన నాయకర్




శతఘ్ని న్యూస్: నరసాపురం పట్టణం 3వ వార్డులో మనకోసం మన నాయకర్ కార్యక్రమం నిర్వహించిన టీడీపీ, బీజేపీ పార్టీలు బలపరిచిన నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మిడి నాయకర్ సతీమణి శ్రీమతి సునీత మరియు వారి కుమార్తె చిరంజీవి శ్రీయ మరియు వారి కుటుంబ సభ్యులు అలాగే నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పొత్తూరి రామరాజు. ఈ కార్యక్రమంలో కోటిపల్లి వెంకటేశ్వరరావు, గంటా కృష్ణ, భూపతి నరేష్, పోలిశెట్టి సాంబ, పోలిశెట్టి నళిని, తోట అరుణ, కొప్పాడి కృష్ణవేణి, బొమ్మిడి సూర్య కుమారి, అంబటి ఉమ, కొప్పాడి కనకరాజు, శంకు భాస్కర్ నాయుడు, జక్కం శ్రీమన్నారాయణ, వాతాడి ఉమ, గ్రంధి నాని, కొల్లు పెద్దిరాజు, పొన్నాల నాగబాబు, భూపతి బాబ్జీ, తిరుమాని శశిదేవి, గన్నాబత్తుల ప్రసాద్, జెట్టి భాస్కర్, భూపతి నాయుడు, కాగితపు వెంకటేశ్వరరావు, షేక్ మౌలాలి, కంచర్ల నాగేశ్వరరావు మరియు నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## బీజేపీ-టీడీపీ-జనసేన సానుభూతిపరుల సమావేశం





శతఘ్ని న్యూస్:మదనపల్లెలో దివంగత నేత వంగవీటి మోహన రంగా కుమారుడు వంగవీటి రాధా ఈ యుద్ధ ఎన్నికల సభకి భావితరాల భవిష్యత్ కోసం దిశా నిర్దేశం చేయడానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మదనపల్లి, గాంధీ రోడ్డులో ఉన్న మిషన్ కాంపౌండ్ గ్రౌండ్ ప్రక్కన సి.ఎస్.ఐ ఫంక్షన్ హాల్ లో ఉదయం బీజేపీ-టీడీపీ-జనసేన సానుభూతి పరుల సమావేశంలో పాల్గొన్న మదనపల్లె టీడీపీ ఎమ్మెల్యే అబ్యర్థి షాజహాన్ బాషా. జనేసన పార్టీ ఉమ్మడి చిత్తూర్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం టీడీపీ రాష్ట్ర యువత అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు జనసేన జనార్దన్ బీజేపీ కిరణ్ కుమార్ కార్యక్రమంలో అభిమానులు, మెగాకుటుంబ అభిమానులు జనసైనికులు నాయకులు టీడీపీ కార్యకర్తలు నాయకులు బీజేపీ నాయకులు కార్యకర్తలు బలిజ కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 16 ఏప్రిల్ 2024









## ప్రచారంలో దూసుకుపోతున్న జ్యోతుల శ్రీనివాసు

శతఘ్ని న్యూస్: పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామం నందు హరేరామగుడి వద్ద నుండి జనసేన-తెలుగుదేశం-బిజెపి నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు పిఠాపురం శాసనసభ నియోజకవర్గం నుండి జనసేన-తెలుగుదేశం-బిజెపి పార్టీల ఉమ్మడి కూటమి అభ్యర్థిగా పోటీ చేయుచున్న కొణిదల పవన్ కళ్యాణ్ కు, కాకినాడ పార్లమెంటరీ నియోజకవర్గం నుండి జనసేన-తెలుగుదేశం-బిజెపి ఉమ్మడి కూటమి అభ్యర్థిగా పోటీ చేయుచున్న తంగెళ్ళ ఉదయ శ్రీనివాస్ కి మద్దతుగా చేబ్రోలు గ్రామంలో హరేరామగుడి వద్ద నుండి ప్రచారం ప్రారంభించి ఇంటింటికి వెళ్ళి ప్రచారం నిర్వహించారు. ముందుగా హరేరామగుడి వద్ద కొబ్బరికాయలు కొట్టి, హరేరాముడుని దర్శించుకొని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు, పిఠాపురం నియోజకవర్గ జనసేన కమిటీ సభ్యులు ఓదూరినాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ గొల్లప్రోలు మండల అధ్యక్షులు వలవకాయల దేవేంద్రుడు, తెలుగుదేశం నాయకులు ఓరుగంటి నానాజీ, మల్లిపూడి వీరబాబు, నక్కా ఆనంద్, గొల్లప్రోలు మండల జనసేన ప్రసార కమిటీ సభ్యులు ఓరుగంటి రఘు, చేదులూరి త్రిమూర్తులు అధ్యక్షతన ప్రచారం ప్రారంభించారు. అనంతరం చేబ్రోలు గ్రామంలో గల హరేరామగుడి ఏరియా, మిల్లు గరువు, 1వ వార్డు, 2వ వార్డు ఏరియాలలో ఇంటిఇంటికి వెళ్ళి జనసేన-తెలుగుదేశం-బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు జనసైనికులు చేబ్రోలు గ్రామంలో గల ఓటర్లు గాజుగ్లాసు పై ఓటు వేసి జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ని,కాకినాడ పార్లమెంటు సభ్యునిగా ఉదయ్ శ్రీనివాస్ ని గెలిపించుకొంటే పిఠాపురం నియోజవర్గాన్ని ఎలా అభివృద్ధి చేసుకొవచ్చో మేనిపెస్టో పాంప్లెట్ ను ఓటర్లకు అందజేసి తెలియజేశారు.

రాబోయే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలలో చేబ్రోలు గ్రామ ఓటర్లులను తమకు గల 2 ఓట్లును గాజుగ్లాసు గుర్తులపై వేసి పిఠాపురం నియోజకవర్గం శాసనసభ్యునిగా కొణిదల పవన్ కళ్యాణ్, కాకినాడ పార్లమెంట్ సభ్యునిగా తంగెళ్ళ ఉదయ శ్రీనివాస్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించమని కోరుతూ కరపత్రాలను పంపిణీ చేస్తూ వ్యక్తిగతంగా ప్రతి ఓటరుని కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మట్ల సత్తిబాబు, గంటా గోపి, నల్లరావుల ఏసుబాబు, బత్తుల శ్రీను, ఓరుగంటి వీరబాబు, పెద్దింటి శివ, యర్రంశెట్టి అప్పాజీ, ఓరుగంటి వీరబాబు, గాజుల గోవిందు, పేపకాయల వెంకటరమణ, నక్క తాతీలు, శివలింక నాగబాబు, ఉలకాయల స్వామి, దిబ్బడి సురేష్, చేదులూరి గవ్రరాజు, ఉమ్మిడి వాసు, వులవల శ్రీను, చేదులూరి శ్రీను, సఖినాల లచ్చబాబు, నక్కా గంగరావు, చల్లా ఈశ్వరరావు, వులవల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## 3వ వార్డులో ఆరణి శ్రీనివాసులు ప్రచారం

శతఘ్ని న్యూస్: తిరుపతి ప్రచారంలో భాగంగా 3వ వార్డ్ లో సోమవారం జనసేన ఉమ్మడి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులుతో జనసేన జిల్లా అధ్యక్షులు డా.పసుపులేటి హరిప్రసాద్, టీడీపీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, టీడీపీ సీనియర్ నాయకులు కోడూరు బాలసుబ్రమణ్యం బీజేపీ నాయకులు సామంచి శ్రీనివాస్ ప్రచారంలో పాల్గొనడం జరిగింది. అరణి శ్రీనివాసులును 3వ వార్డ్ జనసేన-టీడీపీ-బీజేపీ నాయకులు ఆనంద్, హేమకుమార్, కోడూరు బాలసుబ్రమణ్యం ఘనంగా ఆహ్వానించారు. తిరుపతి ఉమ్మడి అభ్యర్థి అరణి శ్రీనివాసులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థి అరణి శ్రీనివాసులు మాట్లాడుతూ ఆధ్యాత్మిక నగరం తిరుపతిని అభివృద్ధి బాట పట్టించాలంటే తమను గెలిపించాలని కోరారు. తమ అధినేత పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధి కాంక్షించి టీడీపీ, బీజేపీలతో కలిసి రాష్ట్రంలో రాక్షస పాలన అంతానికి పూనుకున్నారన్నారు. మార్పుకి అవకాశం వచ్చింది, మార్పు కోరుకునే ప్రతి ఒక్కరూ ఈరోజు పవన్ కళ్యాణ్ కి మద్దతు ఇవ్వాలి. ప్రస్తుత అధికార పార్టీ ప్రజా జీవితాన్ని అస్తవ్యస్తం చేస్తున్న విధానాన్ని చూసి ప్రజల కష్టాలను తీర్చే వారు కరువయ్యారు అని పవన్ కళ్యాణ్ గొప్ప ఆలోచనలతో చంద్రబాబు మోడీల సహాయంతో యువతకి భరోసా, మహిళలకు అండగా, వృద్దులకు ఆసరాగా ఉండాలని నిశ్చయించుకొని ప్రజా క్షేత్రంలోకి కూటమితో రావటం జరిగింది. ఉమ్మడి అభ్యర్థి విజయమే రాష్ట్రంలో ఆరాచక పాలనకు చరమగీతం పాడుతుందన్నారు. తమ అధినేత పవన్ కళ్యాణ్ నిర్ణయమే తమకు శిరోధార్యం అన్నారు. అధినేత నియమించిన అరణి శ్రీనివాసులుని తిరుపతి నుంచి గెలిపించి కానుకగా ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన టీడీపీ బీజేపీ స్థానిక నాయకులు జనసేన జిల్లా కార్యవర్గ సభ్యులు, నగర కమిటీ నాయకులు వార్డ్ అధ్యక్షులు జనసైనికులు వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.



## కదిరి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంటుకు వినతి




శతఘ్ని న్యూస్: కదిరి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు డయాలసిస్ చేసుకోవడానికి పరికరాలు లేకపోవడం వల్ల చాలా మంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ముఖ్యంగా పేద ప్రజలు. ఎందుకంటే కదిరి నియోజకవర్గంలో 10 మండలాలకు కలిపి కదిరి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ మాత్రమే సర్వజనాసుపత్రి. ఈ హాస్పిటల్ కి నిత్యం వందల సంఖ్యలో రోగులు వస్తుంటారు అందులో డయాలసిస్ చేసుకొనే వారు కూడా అధిక సంఖ్యలో ఉండటం వారికి ఒక్కొక్క సందర్భంలో ఒక నెల రోజుల పైబడి అవ్వడం వల్ల కిడ్నీ రోగులు అనంతపురం , తిరుపతి వంటి నగరాలకు వెళుతున్నారు దీని కారణంగా పెద్ద మొత్తంలో ఖర్చు రావడం వల్ల తీవ్రమైన అవస్థలు పడుతున్నారు. మీరు సహృదయంతో డయాలసిస్ పరికరాలను, వైద్యులను, గదులను పెంచి కదిరి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కి వస్తున్న కిడ్నీ సంబంధిత సమస్యతో బాధ పడుతున్న వారి సమస్యను సాధ్యం అయినంత తొందరగా పరిష్కరించాలని అఖిల భారత చిరంజీవి యువత, రామ్ చరణ్ యువ ఫౌండేషన్ తరపున కదిరి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంటు డా.హుస్సేన్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజేంద్ర, చంద్ర శేఖర్ తనకంటి, సోము శేఖర్, కృష్ణ కాంత్, చక్రి, మధు, అరవింద్, కార్తిక్ తదితర టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

## దేవి వైష్ణవిని సత్కరించిన శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి

శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గం, కోరుకొండ మండలం, కోరుకొండ గ్రామంలో ముమ్మిడివరపు సురేష్ బాబు, శ్రీమతి నాగజ్యోతిల కుమార్తె ముమ్మిడివరపు దేవి వైష్ణవి ఇంటర్మీడియట్ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన శుభ సందర్భంగా ఆమెను కలిసి శుభాకాంక్షలు తెలియజేసి అభినందించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కో-ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి చిరు సత్కారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన-తెలుగుదేశం-బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు.



## వంగవీటి రాధానీ మర్యాదపూర్వకంగా కలిసిన దారం అనిత దంపతులు



శతఘ్ని న్యూస్: మదనపల్లి: ఎన్డీఏ కూటమి అభ్యర్థుల ప్రచారంలో భాగంగా మదనపల్లికి విచ్చేసిన వంగవీటి రంగా తనయుడు వంగవీటి రాధాని మర్యాదపూర్వకంగా కలిసి వారికి ఘన స్వాగతం పలికిన దారం హరిప్రసాద్, దారం అనిత దంపతులు.


# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

మంగళవారం, 16 ఏప్రిల్ 2024





## ప్రజా సంకల్ప యాత్రలో పాల్గొన్న రెడ్డి అప్పల నాయుడు



శతఘ్ని న్యూస్: ఏలూరు: ఉమ్మడి కూటమి అభ్యర్థి బడేటి రాధాకృష్ణయ్య (చంటి) ఆధ్వర్యంలో 5వ డివిజన్ టీచర్స్ కాలనీ, చెంచుల కాలనీ, కళావతి కాలనీ, నేతాజీ నగర్ లో నిర్వహించిన ప్రజా సంకల్ప యాత్రలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధికార ప్రతినిధి ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తన రాజకీయ దాహం కోసం అమాయకులను బలి చేసేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మళ్ళీ కొత్త డ్రామాకు తెర లేపారని కూటమి అభ్యర్థి బడేటి చంటి ఆరోపించారు. ఏలూరు నియోజకవర్గంలో టిడిపి ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర లక్ష్యసాధన దిశగా కొనసాగుతుందన్నారు. ఇందులో భాగంగా ఐదవ డివిజన్ పరిధిలోని ఐబీఎం చర్చి వద్ద నుండి సంకల్పయాత్రను ప్రారంభించారు. ఈ సంకల్పయాత్రలో ముఖ్యఅతిథిగా రెడ్డి అప్పలనాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెడ్డి అప్పలనాయుడు మీడియాతో మాట్లాడుతూ ఏలూరు నియోజకవర్గంలోని 5వ డివిజన్లో ఐబిఎం చర్చి దగ్గర నుండి ఈ సంకల్ప యాత్ర ప్రారంభమై కళావతి కాలనీ, నేతాజీ నగర్, ఇస్సాకు కాలనీలో ఎన్నికల ప్రచారంలో భాగంగా కూటమి అభ్యర్థి బడేటి చంటి ఈ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ డివిజన్లో ప్రజల నుండి విశేషమైన స్పందన వస్తుంది. ఈ ఐదు సంవత్సరాలు మా రక్తాన్ని తాగారని, డ్రైనేజీ సమస్య విపరీతంగా ఉందన్నారు. ఎక్కడ కూడా లైట్లు వీధి దీపాలు వేసిన దాఖలాలు లేవు. కొంతమందికి ఏవో కుంటి సాకులు చెప్పి పెన్షన్లను అన్యాయంగా పీకి వేశారు. ఎన్నికలు ఎప్పుడు వస్తాయో ఎప్పుడు జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపించాలో అని ప్రజలంతా ఎదురుచూస్తున్నారన్నారు. అలాగే భారీ మెజార్టీతో కూటమి అభ్యర్థిని గెలిపిస్తామని ప్రజలంతా విన్నవిస్తున్నారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ప్రజలంత భావిస్తున్నారు. ఈ డివిజన్లో విశేష స్పందన వస్తుంది. మాకు కూడా చాలా ఆనందంగా ఉందన్నారు. ఇక్కడ ఉన్న స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర ముఖ్యమంత్రి అనుసరిస్తున్న ప్రజా అణచివేతతో అందరూ విసుగు చెంది ఉన్నారు. ఇంటి పన్నులు, చెత్త పనులు, కరెంటు బిల్లులు పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారు. ఇక్కడ ఎటువంటి ఉపాధి లేదు. నిత్యవసరకులు ధరలు తీవ్రంగా పెరిగిపోయాయి. నెలకివచ్చేసరికి అదనంగా నాలుగు అయిదు వేలు భారం పడుతుందని ప్రజలు మా వద్ద వాళ్ళ ఆవేదనను మాకు వ్యక్తం చేస్తున్నారు. ఏలూరు నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి బడేటి చంటి గారిని భారీ మెజారిటీతో గెలిపించాల్సిందిగా ఈ సందర్భంగా కోరుతున్నామని అన్నారు. మే 13వ తేదీ ఎంతో దూరంలో లేదని వాళ్లు మన ఓటు దొంగిలించడానికి దొంగల్లాగా ఎదురు చూస్తున్నారని మళ్లీ మన ఇళ్లల్లో పడతారని తస్మాస్ జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు. మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో కూటమి అభ్యర్థులను గెలిపించాల్సిందిగా కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న తెలుగుదేశం బిజెపి పార్టీల నాయకులతో పాటు జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు నిమ్మల జ్యోతి కుమార్, నగర ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్ కావూరి వాణిశ్రీ, అధికార ప్రతినిధి అల్లు సాయిచరణ్, కార్యదర్శులు కందుకూరి ఈశ్వరరావు, ఎట్రించి ధర్మేంద్ర, బొత్స మధు, కుర్మా సరళ, కోశాధికారి పైడి లక్ష్మణరావు, మీడియా ఇంచార్జ్ జనసేన రవి, చిత్తరి శివ, కోలా శివ, ఫ్యాన్స్ ప్రెసిడెంట్ దోసపర్తి రాజు, నాయకులు రెడ్డి గౌరీ శంకర్, నూకల సాయి ప్రసాద్, బోండా రాము నాయుడు, బుద్ధా నాగేశ్వరరావు, రండీ దుర్గాప్రసాద్, వంశీ, అరవింద్, బెజవాడ నాగభూషణం, అగ్గాల శ్రీనివాస్, వాసు నాయుడు, పవన్, వీరమహిళలు కొసనం ప్రమీల, గాయత్రి, గుదే నాగమణి, గిడుతూరి పద్మ భారీ సంఖ్యలో జనసేన తెలుగుదేశం బిజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు పాల్గొన్నారు.

## దేవ సమక్షంలో వైసిపి పార్టీ నుండి జనసేనలో చేరికలు

శతఘ్ని న్యూస్: రాజోలు, వైసిపి పాలనలో పడిన కష్టాలు, జీవనాధారం లేక ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్ళిపోయే పరిస్థితులు రావడం, ఈ రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసి అభివృద్ధి లేని రాష్ట్రంగా తయారుచేసిన ఈ వైసిపి జగన్ రెడ్డిని గద్దెదింపి ప్రజల కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించే వ్యక్తి పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి అంతర్వేది పాలెం మొర్లకొడపలో జనసేన మండల అధ్యక్షులు గుబ్బల ఫణి కుమార్, సలాది మూర్తి, రాష్ట్ర మత్యకార విభాగ కార్యదర్శి పొన్నల ప్రభ, బర్రె రాధాకృష్ణ, బొమ్మిడి మూర్తి ఆద్వర్యంలో అధిక సంఖ్యలో జనసేన, టీడిపి, బీజేపీ పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి దేవ వరప్రసాద్ సమక్షంలో అగ్నికుల క్షత్రియ సామాజికవర్గం నుంచి మైల దుర్గా ప్రసాద్, పెమ్మడి సాయి, బొమ్మిడి నరసింహ స్వామి, నాగడి డీఎస్పీ, కొల్లు రాజేష్, కోపణాతి పెత్రు, బొమ్మిడి సామోరు, కోపణాతీ బాలకృష్ణ, బస్వాని లక్ష్మణ రావు, బొమ్మిడి శివ మరియు అధిక సంఖ్యలో పార్టీలో చేరారు ఈ కార్యక్రమం లో జనసేన, టీడీపి బీజేపీ పార్టీల రాష్ట్ర జిల్లా మండల గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రతిష్ట మహోత్సవానికి ముఖ్య అతిథిగా రెడ్డి అప్పల నాయుడు



శతఘ్ని న్యూస్: ఏలూరు నియోజకవర్గం స్థానిక 15వ డివిజన్ పరిధిలోని ఆముదాల అప్పలస్వామి కాలనీలో నూతన అభయాంజనేయ స్వామి, కుమార స్వామి, మూషికం, బలిపీఠం సమేత శ్రీ వరసిద్ధి విఘ్నేశ్వర స్వామి ఆలయంలో జరిగిన ప్రతిష్ట మహోత్సవానికి ఆలయ నిర్మాణ కమిటీ వారి ఆహ్వానం మేరకు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధికార ప్రతినిధి ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రెసిడెంట్ యలగా సత్యనారాయణ (అన్నవరం), సెక్రటరీ నక్కా బాబూజీ, జనసేన నాయకులు పైడి లక్ష్మణరావు, ఈపిజర్ల కాశీ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



